మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :231 ఎడిటర్: గొడిశాల సోమయ్య సోమవారం 20-01-2025 పేజీలు :4 వెల : 2రూ

## 'పరీక్షా పే చర్చ'కు పోటెత్తిన దరఖాస్తులు..



మస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జనవరి 19: దేశ ప్రధాని నరేంద్ర మోదీతో ముచ్చడించడానికి ప్రతి యేటా పరీక్షా పే చర్చ కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా ఈ కార్యక్రమానికి దరఖాస్తు ఆహ్వానించగా ఊహించని విధంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన వచ్చింది. పరీక్షా పే చర్చా 8వ సీజన్ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది దేశ వ్యాప్తంగా ఏకంగా 3.5 కోట్ల మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తుంది. తెలుగు రాష్ట్రాల నుంచే దాదాపు అరకోటి మంది విద్యార్థులు పరీక్షా పే చర్చ కార్యక్రమం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 21.07 లక్షల మంది విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఏపీ %ాజజు=ు% డైరెక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం కోసం ఆరో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఎక్కువగా పేర్లు నమోదు చేసుకున్నారని ఆయన తెలిపారు. అలాగే ప్రతి జిల్లా నుంచి దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ ఒక్కొక్కరు ఒక్కో నిమిషం నిడివి చొప్పున వీడియో పంపితే కేంద్ర విద్యాశాఖకు పంపుతామని ఆయన సూచించారు. ఈ వీడియోలను పరిశీలించిన తర్వాత ఎంపికైన అభ్యర్థుల వివరాలు వెల్లడిస్తారు. ఇలా వీడియో ద్వారా ఎంపికైన విద్యార్థులు కూడా ప్రధాని ప్రత్యక్ష కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. మొత్తం విద్యార్థుల్లో ప్రశ్నలు అడగడంలో ప్రతిభ కనబరచిన 8 మంది విద్యార్థుల్లో నలుగురు ఢిల్లీకి, మరో నలుగురిని ముంబయికి వెళ్లినట్లు ఆయన తెలిపారు.

## జూనియర్ లెక్చరర్ అభ్యర్థులకు గుడ్‌న్యూస్..



మస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జనవరి 19: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న జూనియర్ అధ్యాపకుల పోస్టులకు సంబంధించి ఇటీవల రాత పరీక్ష ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. జాబితాల్లో ఎంపిక చేసిన వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించనున్నారు. జనవరి 21 నుంచి 31వ తేదీ వరకు సంబంధిత సెంటర్‌లో ధ్రువపత్రాల పరిశీలన జరగనుంది. ఈ మేరకు ఇంటర్ విద్యాశాఖ షెడ్యూల్ జారీ చేసింది. నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు వెనుక ఉన్న ఎంఏఎం మోడల్ జూనియర్ బాలికల కాలేజీలో ధ్రువపత్రాల పరిశీలన జరింపేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్‌సీ).. జూనియర్ లెక్చరర్ పోస్టులకు ఎంపికైన అధ్యాపకుల జాబితాను ఇంటర్ విద్యాశాఖకు తాజాగా అందజేసింది.కాగా మొత్తం 1392 పోస్టులకు గానూ ఈ నియమక ప్రక్రియ కొనసాగుతుంది. జూనియర్ లెక్చరర్ పోస్టులకు 2022లో నోటిఫికేషన్ ఇవ్వగా ఇన్నాళ్లు నియామక ప్రక్రియ నానుతూ వచ్చింది. కొన్ని పోస్టులపై కేసుల వల్ల అందరినీ కాకుండా కొందరికే ధ్రువపత్రాల పరిశీలన జరపనున్నారు. దీనిలో భాగంగా 1,288 మందికి జనవరి 21 నుంచి ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించనున్నారు. దీని అనంతరం మరో 210 మంది డిగ్రీ అధ్యాపకులకు సీఎం రేవంత్‌రెడ్డి నియామకపత్రాలు అందజేయనున్నారు. ఈ మేరకు ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణఆదిత్య వెల్లడించారు. కోర్టు కేసుల అనతరం మిగిలిన జూనియర్ లెక్చరర్ అభ్యర్థులకు కూడా ధృవపత్రాల పరిశీలన నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అలాగే రాష్ట్రంలోని ప్రైవేట్ జూనియర్ కాలేజీలకు మూడేళ్లకు ఒకసారి అనుబంధ గుర్తింపు ఇవ్వాలన్న ఆలోచన ప్రస్తుతానికి బోర్డుకు లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం సర్వీస్‌లో ఉన్న జేఎల్‌లకు డిగ్రీ అధ్యాపకులుగా పదోన్నతులు కల్పించేందుకు దరఖాస్తులు ఆహ్వానించగా 60 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

## మహా కుంభమేళాలో అగ్నిప్రమాదం..



మస్తే హైదరాబాద్ : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో ఆదివారం సాయంత్రం సెక్టార్ 19 క్యాంప్‌సైట్ ప్రాంతంలో రెండు మూడు సిలిండర్లు పేలడంతో భారీ అగ్నిప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా వేదిక వద్ద ఇప్పటికే నిలిపి ఉంచిన అనేక అగ్నిమాపక యంత్రాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. స్థానిక అధికారులు, పోలీసులు, అగ్నిమాపక శాఖల సమన్వయంతో వెంటనే ప్రయత్నాలు ప్రారంభించి, స్వల్ప వ్యవధిలో విజయవంతంగా మంటలను ఆర్పారు. ప్రాథమిక నివేదికల ప్రకారం, క్యాంప్ సైట్‌లో మంటలు చెలరేగాయి, ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన అనేక గుడారాలను మంటల్ని చుట్టుముట్టాయి. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (%చీణ=ఖీ%) బృందం కూడా సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడంలో అగ్నిమాపక సిబ్బందికి సహాయం చేసింది. అనేక గుడారాలు మంటల్లో బూడిదయ్యాయి.చుట్టుపక్కల గుడారాల్లో నివసిస్తున్న ప్రజలను భద్రత కోసం ఖాళీ చేయించినట్లు అధికారులు తెలిపారు. అగ్నిప్రమాదానికి గల ఖచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. ప్రాణనష్టం జరగలేదని.. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. మహా కుంభ్ 2025 అధికారిక %శ% హ్యాండిల్ ఘటనపై పోస్ట్ చేసింది, "చాలా విచారకరం! చమహాకుంభ్ వద్ద జరిగిన అగ్నిప్రమాదం ప్రతి ఒక్కరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. పరిపాలన యంత్రాంగం తక్షణ సహాయ, రెస్క్యూ ఆపరేషన్‌లను అందిస్తోంది. ప్రతి ఒక్కరి భద్రత కోసం మేము గంగను ప్రార్థిస్తున్నాము" అని రొసుకొచ్చింది.

2లో

## కొత్త రేషన్ కార్డులపై తెలంగాణ సర్కార్ కీలక ప్రకటన



మస్తే హైదరాబాద్ : తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ మొదలవుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎలాంటి షరతులు లేకుండా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వబోతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నట్లు భట్టి చెప్పారు. ఖమ్మం జిల్లా బనిగండ్లపాడులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాములను డిప్యూటీ సీఎం ప్రారంభించారు. పలు సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు ఇస్తామని.. ఇంకా ఏ లిస్ట్ తయారు కాలేదని.. ప్రజలు అపోహలు పడవద్దని గ్రామ సభలోనే అర్హులను ఎంపిక చేస్తారని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.ఇటు మంత్రి జూపల్లి కృష్ణారావు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఆహార భద్రత రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, డాక్టర్ భూపతి రెడ్డి, లక్ష్మీకాంత్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేష్ రెడ్డి, వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించి సన్నద్ధతను కలెక్టర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి జూపల్లికి వివరించారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు అధికారులు గ్రామస్థాయి పరిశీలన చేయాలని, రైతు భరోసాలో గతంలో జరిగిన పొరపాట్లు జరగకుండా చూస్తున్నామని, వ్యవసాయ యోగ్యం కాని భూములకు భరోసా ఇవ్వడం లేదని మంత్రి అన్నారు. అధికారులు జాగ్రత్తగా అర్హులను గుర్తించాలని, అర్హులకు అన్యాయం చేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. రేషన్ కార్డులు అందరికీ రావడం లేదనేది అపోహ మాత్రమేనని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అన్నారు మంత్రి జూపల్లి. అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ప్రకటించారు.

ఇందిరమ్మ ఇళ్ళలో పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. రేషన్ కార్డుల్లో అనేక అభ్యంతరాలున్నాయని, వచ్చిన దరఖాస్తుల్లో 20 శాతం మాత్రమే కొత్త కార్డులు ఇస్తామని అంటున్నారని దీన్ని సవరించాలని సూచించారు. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా కొత్తగా ప్రారంభించే ప్రభుత్వ పథకాల అమలు పై పలు సూచనలు చేశారు.

## భారీ ఐటీ పార్కు



మస్తే హైదరాబాద్ : హైదరాబాద్, జనవరి 19 : రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మరో భారీ ఐటీ పార్కు ఏర్పాటు కానుంది. రూ.450 కోట్లతో కొత్త ఐటీ పార్కును ఏర్పాటు చేసేందుకు సింగపూర్‌కు చెందిన క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకు వచ్చింది. సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఐటీ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. బ్లూచిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలు ఈ ఐటీ పార్కులో ఉ ఒడనున్నాయి. సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ.. హైదరాబాద్‌లో తమ పెట్టుబడుల నిర్ణయాన్ని ప్రకటించింది.సింగపూర్ కేంద్రంగా ఉన్న ఈ కంపెనీ.. ప్రపంచస్థాయి రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటిగా ఉ ంది. కాగా, క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ నిర్ణయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి

2లో

## మహా కుంభమేళాలో అగ్నిప్రమాదం..

ఇదిలావుండగా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రమాదంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంఘటన స్థలానికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు. ప్రత్యక్ష సాక్షులను, అధికారులను అడిగి ప్రమాదం ఎలా జరిగిందో తెలుసుకున్నారు. అగ్నిప్రమాదానికి గురైన వారికి సహాయం అందించాలని సీనియర్ అధికారులకు సూచించారు.

# భారీ ఐటీ పార్కు

స్వాగతించడంతోపాటు ఈ కంపెనీ చేపట్టే కొత్త ఐటీ పార్కు నిర్మాణం హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. కంపెనీ ప్రతినిధి గౌరీశంకర్ నాగభూషణం మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిరంగా వృద్ధి చెందుతోందని, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించడం సంతోషంగా ఉందని తెలిపారు. క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్‌లో అంతర్జాతీయ టెక్‌పార్కు (ఐటీపీహెచ్), అవాన్స్ హైదరాబాద్, సైబర్ పెరల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలో అందుబాటులోకి రానుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తికానుందని సీఎం కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

సింగపూర్ పర్యటనలో భాగంగా మూడోరోజు సీఎం రేవంత్‌రెడ్డి బృందం.. అక్కడి ప్రధాన వ్యాపార సంస్థల అధినేతలు, సింగపూర్ బిజినెస్ ఫెడరేషన్ (ఎస్‌బీఎఫ్) ప్రతినిధులతో ముఖాముఖి సంభాషణలు, చర్చలు జరిపింది. ఇండియన్ ఓసియన్ గ్రూప్ ఫౌండర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో) ప్రదీప్తో బిశ్వాస్, డీబీఎస్ కంట్రీ హెడ్ లిమ్‌హిమ్ చౌన్, డీబీఎస్ గ్రూప్ హెడ్ అమిత్‌శర్మ, బ్లాక్‌స్టోన్ సింగపూర్ సీనియర్ ఎండీ, చైర్మన్ గౌతమ్ బెనర్జీ, బ్లాక్‌స్టోన్ రియల్ ఎస్టేట్ సీనియర్ ఎండీ పెంగ్‌వీ టాన్, మెయిన్ హార్ట్ గ్రూప్ సీఈవో ఒమర్ షాజాద్‌తో రేవంత్‌రెడ్డి బృందం చర్చలు జరిపింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వ విధానాలను సీఎం రేవంత్ వారికి వివరించారని ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. దీంతో.. రాష్ట్రానికి పెట్టుబడులు, కంపెనీలను తీసుకురావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతోపాటు అధికారులతో కూడిన 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం చేపట్టిన మూడు రోజుల పర్యటన విజయవంతంగా ముగిసింది. ఆదివారం రాత్రి ఈ బృందం స్విట్జర్లాండ్‌లోని దావోసకు బయలుదేరింది. దావోస్ వేదికగా మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు జరిగే 'ప్రపంచ ఆర్థిక ఫోరం' వార్షిక సదస్సులో ఈ బృందం పాల్గొననుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఈ సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో.. ఆ వేదికపై తెలంగాణలో కంపెనీల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా పరిచయం చేయనున్నారు.

సింగపూర్ నుంచి రూ.3950 కోట్ల పెట్టుబడులు..

సింగపూర్ నుంచి తెలంగాణకు దాదాపు రూ.3,950 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం సింగపూర్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా ఈ మేరకు పెట్టుబడులు సాధించింది. పెట్టుబడులు, ఒప్పందాలతోపాటు సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ)తో స్కిల్స్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం కీలక పరిణామం. కాగా, హైదరాబాద్‌లో రూపుదిద్దుకోనున్న ఫ్యూచర్ సిటీలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు సింగపూర్‌కు చెందిన ఎస్టీ టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. ఇందుకోసం రూ.3,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. రాష్ట్రంలో సెమీ కండక్టర్ల తయారీ, పెట్టుబడుల అవకాశాలపై సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్‌తో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయి.

## శ్వేతార్కలో ఉత్తర నక్షత్ర పూజలు

**కాజీపేట జనవరి 19 నమస్తే హైదరాబాద్**



తెలంగాణ రాష్ట్రం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం విష్ణుపురిలో కొలువై ఉన్న స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు ఉత్తరా నక్షత్రాన్ని పురస్కరించుకొని దేవాలయంలో కొలువై ఉన్నటువంటి హరిహరసూత్ర అయ్యన్ అయ్యప్ప స్వామి వారికి మాస పూజలు నిర్వహించడం జరిగింది. తొలుత స్వామివారికి మంగళ స్నానం గావించి అనంతరం పంచామృత పంచవర్ణ నవవిధ రసాలతో అభిషేకం చేసి అనంతరం స్వామివారికి తాంత్రిక పద్ధతిలో తంత్రి గోలనకొండ శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో యొక్క పూజ నిర్వహించడం జరిగింది అనంతరం స్వామివారికి అలంకరణ శేష హారతి నిర్వహించుకొని ధూప దీప నైవేద్యాన్ని చేసుకుని పడిపూజని నిర్వహించడం జరిగింది. దేవాలయ ఇన్చార్జ్ చొక్కారపు శ్రీనివాస్ స్వామి ఆధ్వర్యంలో అర్చకులు ఆనంద్ కుమార్ త్రిపాఠి రోహిత్ ఉపాధ్యాయ హరికృష్ణ స్వామి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు పాక పవన్ కుమార్ వెంకట సాయి తేజ వరికోల్ సాయి కుమార్ అరుణ్ రెడ్డి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం దేవాలయ సిబ్బంది మేనేజర్ లక్క రవి పిఆర్వో మనీ గంటా శ్రీనివాసరావు పద్మ మనోజ్ త్రిపాటి తదితరులు పాల్గొని వచ్చిన భక్తులకి అన్నపూర్ణ శాలయందు అన్నదానంని చేశారు ఈ సందర్భంగా దేవాలయం మాట్లాడుతూ ప్రతి ఉత్తరా నక్షత్రానికి ఇదేవిధంగా పూజలు ఉంటాయని ఆయన తెలిపారు

# ఆటో కార్మికులతో 30 ఏండ్ల అనుబంధం

## మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

**హనుమకొండ జనవరి 19 నమస్తే హైదరాబాద్**





బాలసముద్రంలోని బీ ఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఆదివారం రోజున త్రిచక్ర పొదుపు మరియు పరస్పర సహాయ సహకార సంఘం 4వ మహాసభ కార్యక్రమ నిర్వహణ కార్యక్రమాన్ని సంఘం కో ఆర్డినేటర్ నేరెళ్ల రవీందర్ రెడ్డి, అధ్యక్షులు ఈసంపెల్లి సంజీవ సంయుక్తంగా నిర్వహించారు. మొదట సహకార రంగం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మహాసభ కార్యక్రమ ప్రారంభంలో చనిపోయిన ఆటో కార్మికులకు నివాళులు అర్పించారు. అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.

ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... కరోనా కష్టకాలంలో ఆటో కార్మికులకు అండగా నిలిచామని అన్నారు. ఒక్కరి కోసం అందరం అందరి కోసం అనే నినాదం త్రిచక్ర సొసైటీని ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. నాడు సొసైటీ కొద్ది మందితో మొదలై... వేల మందికి చేరుకుందని, నేడు సంఘం సంపద దాదాపు మూడున్నర కోట్లకు చేరుకుందని తెలిపారు. ఆటో కార్మికుల జీవితాలు మార్చేందుకే సొసైటీని బలోపేతం చేశానని అన్నారు.ఆటో కార్మికుల కుటుంబాలకు అండగా, వారి యోగక్షేమాల్లో, మంచి చెడుల్లో తోడుగా, అండగా ఉంటానని హామీ ఇచ్చారు.త్రిచక్ర సొసైటీని రాష్ట్రంలోనే ఆదర్శమైన సొసైటీని చేసేందుకు భవిష్యత్‌లో మరింతగా కృషి చేస్తామని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో సభ్యులకు రుణాలు, బీమా, ఇతర సౌకర్యాలతో పాటు రానున్న రోజుల్లో ఆటో కార్మికులకు అవసరమైన సేవలన్నీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని వివరించారు.

గతంలో ఆటో కార్మికులు రుణాలకు ఇబ్బందిపడేవారని, నేడు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రిచక్ర సొసైటీ ఆధ్వర్యంలో సులభంగా రుణాలు అందించడం జరుగుతోందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ గారి హయాంలో ఆటో కార్మికుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రె స్ పాలనలో ఆటో కార్మికుల జీవితాలు ఆగం య్యాయని విమర్శించారు. ప్రపంచీకరణ నానాటికీ పెరుగుతున్న క్రమంలో సముహాలను కాపాడేందుకు సహకార రంగం దోహదపడుతుందని అన్నారు.

చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు 20 లక్షల ఆర్థిక సాయం అందజేయాలని డిమాండ్ చేశారు. సంఘం బాధ్యులు సంఘం రిపోర్ట్‌ను చదివి వినిపించారు. అనంతరం సంఘం ఆర్థిక నివేదికను సభ్యులకు వివరించారు. కార్యక్రమ చివరిలో చనిపోయిన ముగ్గురు సంఘ సభ్యుల కుటుంబాలకు(సభ్యునికి రూ.1లక్ష ) 3 లక్షల విలువైన బీమా చెక్కులను అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. సంఘం సభ్యులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కాకతీయ కో ఆపరేటివ్ ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపల్ యాకుబ్ నాయక్, అధ్యాపకులు రాజయ్య గారు, త్రిచక్ర సంఘ ప్రధాన కార్యదర్శి మంద శ్రీధర్ రెడ్డి, కోశాధికారి చీకటి కుమార్, డైరెక్టర్లు కలకోట్ల జయరాం, బొల్లం సంజీవ, గుండా రమేష్, సభ్యులు రవీందర్, చక్రపాణి, గణేష్, దేవేందర్, సంజీవ , ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# లోడంగి అశోక్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా లోడంగి

అశోక్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్ లోని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి నివాసంలో ఆదివారం సోషల్ మీడియా లోడంగి అశోక్ యాదవ్ కు కేక్ కట్ చేసి శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న, మాసం పెల్లి సాత్విక్ పటేల్ , జిల్లాయూత్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మధు, తదితరులు, పాల్గొన్నారు.

## గట్టు మైసమ్మ జాతరకు విచ్చేసిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**ఘట్కేసర్ జనవరి 19 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఘట్కేసర్ ప్రజల ఆరాధ్య దేవత గట్టు మైసమ్మ జాతర సందర్భంగా అమ్మవారి దర్శించుకోవడానికి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లారెడ్డి మాట్లాడుతూ ఘట్కేసర్ పట్టణ ప్రజలకు మైసమ్మ గుట్ట జాతర శుభాకాంక్షలు తెలిపారు, మైసమ్మ తల్లి చాలా శక్తి స్వరూపిణి , కోరికలు తీర్చే దేవతని, ఇక్కడ అమ్మవారిని దర్శించుకుని ఏ కోరిక కోరి ఆది నెరవేరుతుందని ఇక్కడి ప్రజల ప్రగాఢ నమ్మకమని అన్నారు. గట్టు మైసమ్మ తల్లి ఘట్కేసర్ ప్రాంత ప్రజలను సుఖసంతోషాలతో, ఆయువు ఆరోగ్యాలతో ప్రసాదించాలని ఆ అమ్మవారిని వేడుకున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మల్లారెడ్డి సెల్ సిటీ చైర్మన్ చామకూర భద్ర రెడ్డి, సినీ దర్శకులకు పోసాని మురళి కృష్ణ, ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి,



ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు షేక్ జాంగిర్, చందుపట్ల వెంకట్ రెడ్డి, కొమ్మ గొని రమాదేవి మహిపాల్ గౌడ్, కొమ్మిడి అనురాధ రాఘవ రెడ్డి, బండారి ఆంజనేయులు, బేతాళ నర్సింగ్ రావు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం వార్డు సభలు ఏర్పాటు -కమిషనర్ త్రిలేశ్వరరావు

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టుతున్న సంక్షేమ పథకాలు రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా మరియు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి చేయుటకు నిమిత్తం ప్రభుత్వం వారి ఆదేశానుసారం వార్డు సభలు ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రభుత్వ ఆదేశానుసారం మన పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో తేదీ 21.01.2025 మంగళవారం నుండి 23.01. 2025 గురువారం వరకు కార్పొరేషన్ పరిధిలోని 26 వార్డులలో వార్డు సభలు నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ టి ఎస్ వి ఎన్ త్రిలేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేసినారు. నిర్వహించబోతున్న వార్డు సభలలో వార్డు ప్రజలు పాల్గొనవలసిందిగా కోరారు.

## పార్టీని బలోపేతానికి కృషి చేయాలి : చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తూ రాబోయే రోజుల్లో ఏ ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీ గెలుపుకోసం కృషి చేస్తూ, అధికారంలోకి తీసుకురావడం కోసం కీలక పాత్ర పోషించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. బంజారాహిల్స్ లోని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కార్యాలయంలో మియాపూర్ , మాదాపూర్ , కొండాపూర్ డివిజన్ లోని పలువురు తెలుగుదేశం పార్టీ నుంచి నల్లూరి పట్టాభి రామ్, కనికంటి ప్రభాకర్ రావు ,అంకమ్మ చౌదరి, బ్రహ్మ, వెంకటేష్, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి ,సాగర్, నరసింహ మొదలగు వారు భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రవికుమార్ యాదవ్ లు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో చేరిన వారికి అభినందనలు తెలియజేశారు. పార్టీ ఆదేశాల మేరకు సిద్ధాంతాలకు కట్టుబడి, నిబద్ధతతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో



ఏ ఎన్నికలు జరిగినా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తూ, అధికారంలోకి తీసుకురావడానికి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ యాదవ్, ఎల్లేష్, డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జితేందర్, వంశీ రెడ్డి, సీనియర్ నాయకులు మాణిక్ రావు, రెడ్యానాయక్,శివ, రవీందర్ ,రత్నం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## నమస్తే హైదరాబాద్ క్యాలెండర్ ఆవిష్కరించిన బహుజన యుద్ధనౌక డా.ఏపూరి సోమన్న



**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 19)**
నమస్తే హైదరాబాద్ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ 2025ను శనివారం నాగారం మండల కేంద్రంలో బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు.పత్రికలు నిజాలు నిర్భయంగా రాస్తూ ప్రజలను చైతన్య వంతులను చేయాలని అన్నారు. ప్రజా సమస్యలను చూపించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిప్పలపల్లి మల్లేష్ మాదిగ, గుడిపాటి కోటి మాదిగ, మల్లయ్య, సిహెచ్ సోమయ్య, వంగూరి నరేష్, నమస్తే హైదరాబాద్ నాగారం మండల విలేకరి సుంకరి లింగయ్య, తడకమల్ల పరుశు రాములు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలి...



- లబ్ధిదారుల అర్హత జాబితాను గ్రామసభల్లోనే నిర్ణయించాలి
- రేషన్ కార్డుల పేరుతో కాలయాపన చేయడం రేవంత్ రెడ్డి సర్కార్ కు తగదు
- కాలయాపన కొనసాగితే ఉద్యమం తప్పదు
- దేశబోయిన హరీష్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 19:** అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని దేశబోయిన హరీష్ యాదవ్ వెంపటి గ్రామ శాఖ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ కార్డుల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన విమర్శించారు. ఆరు గ్యారెంటీ ల మాదిరిగానే రేషన్ కార్డుల వ్యవహారం కూడా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. రేషన్ కార్డుల అర్హుల జాబితా ఏ విధంగా నిర్ణయించారో కూడా తెలవడం లేదని అన్నారు. అర్హుల జాబితాను గ్రామసభల్లో, వార్డు సభల్లో నే నిర్ణయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని ప్రశ్నించారు. కులగణనలో చేసిన ఎంక్వయిరీ ఏమైందని ప్రశ్నించారు. మళ్లీ గ్రామసభలు వార్డు సభలు పెట్టి దరఖాస్తులు చేసుకోండి అనటం కాంగ్రెస్ కాలయాపనకు నిదర్శమని అన్నారు. ఈ సంవత్సర కాలం మొత్తం దరఖాస్తులు పెట్టుకొని ప్రజలు విసిగిపోయారని అన్నారు.

## గడ్డం సమ్మయ్య యక్షగాన ప్రదర్శన కార్యక్రమానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరవ్వండి

### మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు



**(నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలంలోని చిన్నమడూర్ గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య ఆధ్వర్యంలో యక్ష గణ ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయుడం జరిగినది సాయంత్రం నాలుగు గంటలకు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమండ్ల యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పాల్గొనున్నారు.
ఈకార్యక్రమానికి రాష్ట్ర నాయకులు
జిల్లా నాయకులుబ్లాక్ నాయకులు
మండల ముఖ్య సీనియర్ నాయకులు,
ఎస్ సి, ఎస్ టి, బి సి మైనార్టీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులుయూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుమహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు
మాజీ ఎంపీటీసీ లుసోషల్ మీడియా కో ఆర్డినేటర్ లుయువజన కాంగ్రెస్ నాయకులు బూత్ ఎన్రోలర్ లుకాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగ్రామ యూత్ అధ్యక్షులు వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లుమాజీ వార్డ్ సభ్యులుప్రింట్ %d% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులుఅందరూ అధిక సంఖ్యలో పాల్గోనవలసిందిగా కోరుతున్నాను.పై నిర్ణీత సమయానికి హాజరు కాగలరని దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు పిలుపునిచ్చారు.

## నల్లగొండలో జరిగే రైతు మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

### తాటికొండ సీతయ్య బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు

రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేందుకు ఈ నెల 21న నల్లగొండ జిల్లా కేంద్రంలో రైతుల పక్షాన నిర్వహించనున్న బీఆర్ఎస్ "రైతు మహాధర్నా" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు విచ్చేస్తున్నారు కావున తుంగతుర్తి మండలంలోని నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గుండగాని దుర్గయ్య, మల్లె పాక రాములు,గుడిపాటి వీరన్న,బొజ్జ సాయికిరణ్,గోపగాని వెంకన్న, ఉప్పుల నాగమల్లు, కొండగడుపుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...



## గనగాని బందగిరి చిత్రపటానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత



**గుండాల (నమస్తే హైదరాబాద్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తా కొండూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గనగని వెంకన్న వారి తండ్రి గాన గాని బందగిరి అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మృతి చెందాడు ఆదివారం విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి మృతి చెందిన గనగాని బందగిరి ఇంటి దగ్గరికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ గనగాని వెంకన్న తండ్రి చనిపోవడం చాలా బాధాకర విషయమని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సోమన్న, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పిట్టల హేమలత పూర్ణచందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

# గట్టు మైసమ్మ జాతరకు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న ఎంపీ ఈటల రాజేందర్



**ఘట్కేసర్ జనవరి 19 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గట్టు మైసమ్మ జాతరకు లో మల్కాజ్గిరి లోక్ సభ సభ్యులు ఈటల రాజేందర్ విచ్చేయడం జరిగింది, ఘట్కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు ఈటెల రాజేందర్ కు ఘన స్వాగతం పలికారు. బిజెపి శ్రేణులతో రాజేందర్ గట్టు మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి నా అనంతరం ఆలయ ఈవో భాగ్యలక్ష్మి ఎంపి రాజేందర్ ని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షుడు పి విక్రమ్ రెడ్డి, అర్బన్ జిల్లా కన్వీనర్ ఎస్ మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కే జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మాజీ ఎంపీపీ వై సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ ఎంపీటీసీ కే శోభారాణి, జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పవన్ రెడ్డి, మున్సిపల్ మాజీ అధ్యక్షులు వి హనుమాన్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ నాగారం నందు ఉద్యోగ భర్తీకై ప్రకటన

**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 19)**
కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ ) నాగారం నందు సాంఘిక శాస్త్రము తాత్కాలిక ( గెస్ట్ ) ఉపాధ్యాయుని పోస్టు ఖాళీ ఉన్నదని నాగారం మండల విద్యాధికారి వాసం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి నెలకు 18వేల రూపాయల వేతనము ఇవ్వబడును. విద్యార్హతలు సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ మరియు బీఈడీ డిగ్రీ కలిగి ఉండవలెను. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును . ఆసక్తి గల మహిళా అభ్యర్థులు వెంటనే మండల విద్యాధికారికి తేదీ 22-01-2025 వరకు దరఖాస్తు చేసుకోగలరు.

## ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి - ఎంపీడీవో కే మారయ్య

**నాగారం, నమస్తే హైదరాబాద్ :(జనవరి 19)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కే మారయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుండి 24 వ తేదీ వరకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కు సంబంధించి గ్రామసభలు నిర్వహించబడునని, ఈనెల 21 వ తారీకు ఉదయం మామిడిపల్లి, పేరబోయినగూడెం, మధ్యాహ్నం నరసింహులగూడెం, శాంతినగర్, 22 వ తారీకు ఉదయం మాసిరెడ్డిపల్లి, ఫణిగిరి మధ్యాహ్నం నాగారం 23వ తారీకు ఉదయం ఈటూరు, పసునూరు మధ్యాహ్నం నాగారం బంగ్లా,లక్ష్మాపురం 24 వ తారీకు ఉదయం డి కొత్తపల్లి వర్ధమానుకోట మధ్యాహ్నం పస్తాల గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు గ్రామ సభకు హాజరై వారి యొక్క పథకాలకు సంబంధించిన వివరాలను అధికారులకు అందించాలన్నారు.

## అంగరంగ వైభవంగా ఘట్కేసర్ గట్టు మైసమ్మ జాతర



**ఘట్కేసర్ జనవరి 19 (నమస్తే హైదరాబాద్)**
మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గట్టు మైసమ్మ జాతరను పురస్కరించుకొని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క నాయకుడు విచ్చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ ఈవో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జాతరకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, పోలీసులకు, భక్తులకు, ఆలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టు మైసమ్మ అమ్మవారి జాతర ఘనంగా జరిగిందని 1 లక్ష నుంచి 1.5 లక్షల మంది భక్తులు వచ్చారని తెలిపారు.

## ప్రతాప సింగారం లో సొంత నిధులతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ను ప్రారంభించిన మలిపెద్ది సుదీర్ రెడ్డి



**పోచారం జనవరి 19 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపల్ పరిధిలోని ప్రతాప సింగారం లో తన సొంత నిధులతో 8 సీసీ కెమెరాలు దాదాపు 55 వేల వ్యయం తో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ను ప్రారంభించిన మేడ్చల్ జిల్లా మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మేడిపల్లి సి ఐ గోవింద్ రెడ్డి, నాయకులు నత్తి కృష్ణా, సబెదా బేగం, బద్దం కుమార్, కందుల కుమార్, విజయ్ కుమార్, ప్రభాకర్, బల్ రాజు, వినోద్ రెడ్డి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు

# లెనిన్ శత వర్ధంతి సభను జయప్రదం చేయండి

## పేర్ల నాగయ్య సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జనవరి 19:**
ఈనెల 21న హైదరాబాదులో మార్క్సిస్టు మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి ముగింపు సభ,లెనిన్ కృషిని, రచనలను మననం చేసుకుందామని, 2025 జనవరి 21వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు, హైదరాబాదులో, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఈ సభను జయప్రదం చేయాలంటూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య ప్రజలను కోరినారు. ఈరోజు తుంగతుర్తి మండల కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జనవరి 21 నాటికి మార్క్సిస్టు మహోపాధ్యాయులలో ఒకరైన కామ్రేడ్ లెనిన్ అమరుడై వంద సంవత్సరాలు నిండుతున్నదని, ఈ సందర్భంగా సంవత్సర కాలం పాటు 2024 జనవరి 21 నుండి 2025 జనవరి 21 వరకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆయన కృషిని తెలియజేయాలని, రచనలను అధ్యయనం చేయాలని సభలు,సమావేశా లు నిర్వహించాలని పిలుపునిచ్చిందని వారు తెలిపారు. జారిష్టు రష్యాలో సింబిర్స్క అనే పట్టణంలో ఉన్నత మధ్య తరగతి, విద్యాధిక కుటుంబంలో జన్మించాడని, ఆయన తండ్రి స్కూళ్ల ఇన్స్పెక్టర్గా పనిచేసేవారని, తల్లి విద్యావంతురాలని ఆయనకు ఒక అన్నయ్య, అక్కయ్య ఉన్నారని, వారి కుటుంబం గొప్ప సంస్కార వంతమైనదని వారు అన్నారు. రష్యాలో జారును హత్య చేయడానికి ప్రయత్నించారనే అభి యోగంతో లెనిన్ అన్నయ్యను జారు పోలీసులు అరెస్ట్ చేసి, కోర్టు విచారణ చేయించి ఉరితీసారని వారన్నారు. కామ్రేడ్ లెనిన్ కజానా యూనివర్సిటీలో న్యాయవిద్య అభ్యసిస్తుండగా,జారు పోలీసులు కామ్రేడ్ లెనిన్ కు తీవ్రవాద సంఘాలతో సంబంధాలు ఉన్నాయనే పేరు మీద, యూనివర్సిటీ నుండి




ఆయనను రస్టికేట్ చేశారని వారు అన్నారు. ఈ సభలో ప్రారంభోపన్యాసం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెచ్చల రంగయ్య చేస్తారని, "ప్రస్తుత పరిస్థితులలో లెనినిజం ప్రాధాన్యత" అంశంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కె రమ అధ్యక్షత వహిస్తారనీ, "రష్యాలో పెట్టుబడిదారీ విధానాభివృద్ధి" అంశంపై పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి కృష్ణ అధ్యక్షత వహిస్తారనీ, " పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశే సామ్రాజ్యవాదం" అంశంపై వీక్షణం పత్రిక సంపాదకులు వేణుగోపాల్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎస్ఎల్ పద్మ అధ్యక్షత వహిస్తారని, " అతివాద కమ్యూనిజం ఒక బాలారిష్టం" అంశంపై జి భార్గవ సోషలిస్టు ఇనిషియేటివ్ కేంద్ర నాయకులు జి భార్గవ్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణ అధ్యక్షత వహిస్తారని, రష్యన్ విప్లవద్యమంలో సాహిత్యం అంశంపై ప్రముఖ రచయిత సతీష్ చందర్ ప్రసంగిస్తారని, పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే సూర్యం అధ్యక్షత వహిస్తారని అన్నారు. కావున ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేర్పుల లక్ష్మయ్య, నాయకులు మామిడి సుధాకర్ తలారి మేనయ్య, చిట్టి మల్ల ముత్తయ్య, వేర్పుల నాగయ్య, కమటం భాస్కర్, నల్లగంటి నరేష్ ఉప్పుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## తెలుగు కీర్తి పురస్కారానికి ఎంపికైన కవి, జర్నలిస్టు మోటూరి నారాయణ రావు

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** కార్యదర్శి కవి, జర్నలిస్టు డాక్టర్ మోటూరి ఎంపికయ్యారు. ఈ మేరకు శ్రీ శ్రీ కళా వేదిక అకాడమీ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ప్రకటనలో తెలిపారు . తెలుగు భాషా , కళల పరిరక్షణ కోసం నిరంతరాయంగా సృష్టిస్తున్న శ్రీ శ్రీ కళా వేదిక, తెలుగు , వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ విజయవాడలో శ్రీ కౌత పూర్ణానంద విలాస్ కీర్తి పురస్కారం అందుకోనుండటంపై కవి ప్రతిష్టాత్మకమైన తెలుగు కీర్తి ప్రతిభా చైర్మన్, ప్రపంచ తెలుగు సాహిత్య , ప్రతాప్,ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు కొల్లు



తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన నారాయణ రావు తెలుగు కీర్తి పురస్కారానికి జాతీయ చైర్మన్, ప్రపంచ తెలుగు సాహిత్య , సాంస్కృతిక ఆ సంస్థ జాతీయ అధ్యక్షురాలు కొల్లు రమావతి ఒక సంస్కృతి, తెలుగు వైభవం , తెలుగు సాహిత్యం, తెలుగు పనిచేస్తూ.. సాహిత్య, సామాజిక సేవా ప్రభంజనం అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ,బుక్ ఆఫ్ రికార్డ్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 21 వ తేదీన కళా వేదికపై జరిగే జాతీయ సమావేశంలో తెలుగు మోటూరి నారాయణ రావు హర్షం వ్యక్తం చేశారు. పురస్కారానికి ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ సాంస్కృతిక అకాడమీ చైర్మన్ డాక్టర్ కత్తిమండ రమావతి లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కార్పొరేటర్ ఉప్పలపాటిని కలిసిన శ్రీరంగాపురం కాలనీ వాసులు



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగాపురం కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగాపురం కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై తమను కలవడం జరిగిందని, కాలనీలో తలెత్తిన డ్రైనేజీ, మంజీరా మంచినీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని, మంజీర మంచినీటి వసతిని మెరుగుపరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం కాలనీ అధ్యక్షుడు కేశవ్, కాలనీ వాసులు షాబుద్దిన్, శ్రీధర్, సుబ్బారావు, కొండల్ రావు, రాంగోపాల్,సత్యనారాయణ, రెడ్డి నాయక్, అనంత రామ్ చారి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# అభినవ్ ఐ కేర్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ క్రాంతి కాలనీ కమ్యూనిటీ హాల్ లో అభినవ్ ఐ కేర్ %ు% లేజర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంను బిఆర్ఎస్ నాయకులు మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి , స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ కాలనీ ల అధ్యక్షకార్యదర్శులు,నాయకులు, పెద్దలు,కాలనీ వాసులు పాల్గొన్నారు..



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..